ANDHRAJYOTHY

ఆంధ్రజ్యోతి



కుమరం భీం
జిల్లా వార్తలు

6

సోమవారం 4 మార్చి 2024

దరఖాస్తుల గడువు పొడిగింపు

ఆసిఫాబాద్ రూరల్, మార్చి 3: జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి 6 నుంచి పదో తరగతిలో ప్రవేశం కోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవడానికి తుది గడువు ఈ నెల 11 వరకు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ గడువు 2వ తేదీన ముగియగా విద్యార్థులు, తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకు మోడల్ స్కూల్ అదనపు సంచాలకులు తుది గడువును 11వ తేదీ వరకు పొడగించినట్లు ఆయన పేర్కొన్నారు. సమీప మీసేవ కేంద్రాల్లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 7న నిర్వహించనున్నామని తెలిపారు.

బీజేపీతోనే గ్రామాల అభివృద్ధి



ఎమ్మెల్యే హరీష్‌బాబును సన్మానిస్తున్న గ్రామస్థులు

పెంచికలపేట, మార్చి 3: గ్రామాల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు అన్నారు. మండ లంలోని ధరోగపల్లి, చెడ్వాయి, గుంట్లపేట, కొండపల్లి గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలే క్వాలిటీ కంట్రోల్ అధికారులని చెప్పారు. సిర్పూర్ నియోజక వర్గంలో జాతీయ ఉపాధి హామి పథకం కింద రూ.10 కోట్ల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైయిన్ల నిర్మాణాలు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు కూడా జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమంలో భాగంగానే కేంద్ర నిధులతో నిర్మాణాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఇతోధికంగా నిధులు కేటాయిస్తున్నదని చెప్పారు. ఒక్కో ఆయుష్మాన్ భవనానికి రూ.20 లక్షలతో నిర్మాణం చేస్తున్నదని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయన్నారు. కాంట్రాక్టర్లు నాణ్యత విషయంలో రాజీ పడకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సూచించారు. అభివృద్ధి పనుల విషయంలో ప్రజలే అధికారుల్లా వ్యవహరించి ప్రభుత్వ నిధులు దుర్వినియోగం కాకుండా నాణ్యమైన పనులు జరిగే విధంగా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. గ్రామాల్లో రోడ్లు, తాగునీటి సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో చప్పిడి సత్యనారాయణ, దెబ్బటి మహేష్, పోశన్న, బ్రహ్మయ్య, భీమయ్య, పురుషోత్తం, మహేష్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

వాంకిడి, మార్చి 3: వాంకిడి పోలీసు స్టేషన్ పరిధిలో ఆదివారం ఉదయం అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు వాంకిడి ఎస్సై సాగర్ తెలిపారు. ఆసిఫాబాద్ మండలం జెండాగూడ గ్రామానికి చెందిన జాడి ఆకాష్ అనే వ్యక్తి బొలేరో వాహనంలో ఆసిఫాబాద్ నుంచి మహారాష్ట్రకు తరలిస్తుండగా బంబార గ్రామ స మీపంలో వాంకిడి పోలీసులు దాడులు చేసి పట్టుకున్నట్లు చెప్పారు. 11.40 క్వింటాళ్ల బియ్యం సీజ్ చేశామని తెలిపారు.



నేడు మున్సిపల్ చైర్మన్ ఎన్నిక

- మున్సిపల్ మాజీ చైర్మన్ దస్తగిరి వర్గానికి ఖరారు
- వైస్ చైర్మన్‌గా రాజేందర్
- కౌన్సిల్ సమావేశానికి ఏర్పాట్లు

కాగజ్‌నగర్ టౌన్, మార్చి 3: కాగజ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ పదవి కోసం ఎన్నికల సోమవారం జరుగనుంది. ఈ ఎన్నిక ప్రక్రియ కాగజ్‌నగర్ ఆర్డీవో సురేష్ ఆధ్వర్యంలో కమిషనర్ అంజయ్య, సిబ్బంది పూర్తి ఏర్పాట్లు చేశారు. ఉదయం 10.30 గంటల ఎన్నిక ప్రారంభించనున్నారు. గత నెల 26న మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్‌పై అవిశ్వాసం ప్రవేశ పెట్టి నెగ్గడంతో మార్చి 4న తేదీ ఖరారు అయిన విషయం తెల్సిందే. ఈ పదవి ఎవరికి దక్కుతుందోననే సస్పెన్స్ ఇంత వరకు కొనసాగింది. కాగజ్‌నగర్‌లోని మున్సిపాలిటీలో 30 వార్డులకు గానూ బీఆర్ఎస్ బలం ఎక్కువగా ఉండడంతో బీఆర్ఎస్ నాయకుడే చైర్మన్ అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి. గత మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్‌పై కౌన్సిలర్లు గత నెలలో పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో సద్దాం హుస్సేన్ తన పదవి కోల్పోయారు. 2019లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో మున్సిపల్ కౌన్సిల్‌లో మెజారిటీ స్థానాలు బీఆర్ఎస్ పార్టీ గెలుచుకోవడంతో చైర్మన్‌గా సద్దాం హుస్సేన్, వైస్ చైర్మన్‌గా రాచకొండ గిరీష్‌లు పదవీ బాధ్యతలు స్వీకరించారు. 4 సంవత్సరాల అనంతరం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లపై అవిశ్వాసం పెట్టారు. ఫిబ్రవరి 26న మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో అవిశ్వాసం నెగ్గగా, ఆర్డీవో ఎన్నికలపై కలెక్టర్‌కు నివేదిక అందజేశారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాజుకున్న వేడి గత అసెంబ్లీ ఎన్నికల్లో కౌన్సిలర్లకు మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్ పదవీ గండం ఏర్పడింది. అసంతృప్త కౌన్సిలందరికీ మాజీ మున్సిపల్ చైర్మన్ దస్తగిరి నాయకత్వం వహించారు. ప్రస్తుతం దస్తగిరి సమీప బంధువు 19 వార్డు కౌన్సిలర్ షాహీన్ సుల్తానా కౌన్సిలర్‌గా ఉన్నారు. గత మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొందిన 19వ వార్డు కౌన్సిలర్ ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌లో చేరారు. అలాగే గతంలో బీఆర్ఎస్ కౌన్సిలర్‌గా ఉన్నటువంటి రాజేందర్ సైతం అవిశ్వాసం కోసం కృషి చేయడంతో ఇద్దరి పేర్లు చైర్మన్, వైస్ చైర్మన్ రేసులో ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. నూతనంగా ఎన్నికైన చైర్మన్ కేవలం పది నెలల పాటు అధికారంలో ఉండే అవకాశాలున్నాయి. నిధులు సకాలంలో వస్తాయా..? అభివృద్ధి పనులు జరుగక పోతే పరిస్థితి ఏంటీ..? అనే కోణంలో చైర్మన్ బరిలోకి ఎవరు కూడా ముందుకు రావడం లేదు. దీంతో మాజీ మున్సిపల్ చైర్మన్ దస్తగీర్ వర్గానికి గ్రీన్ సిగ్నల్ లభించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పలువురు కౌన్సిలర్లు చెబుతున్నారు. గత చైర్మన్ సద్దాం హుస్సేన్‌ను దింపే ప్రయత్నంలో మాజీ ఎమ్మెల్యే కోనప్ప వర్గం సభ్యులు కీలకంగా వ్యవహరించిన విషయం తెలిసిందే. మాజీ ఎమ్మెల్యే కోనప్ప వర్గం నుంచి మాజీ మున్సిపల్ చైర్మన్ దస్తగీర్ వర్గానికి ఇచ్చేందుకు ఒప్పందం కూడా జరిగింది. దీంతో ఈ ఎన్నిక లాంఛనప్రాయంగా మారింది. మెజార్టీ కౌన్సిలర్లు కూడా అంగీకరించినట్టు తెలిసింది.

ఏర్పాట్లు పూర్తి చేశాం..

- సురేష్, ఆర్డీవో

మున్సిపల్ చైర్మన్ ఎన్నుకునేందుకు సమావేశానికి ఏర్పాట్లు పూర్తి చేశాం. సోమవారం ఉదయం 10.30 గం టల నుంచి సమావేశం ఉంటుంది. ఇందుకు 30 వార్డుల కౌన్సిలర్లకు సమాచారం ఇచ్చాం. ఎన్నిక ప్రక్రియకు సంబంధించి విధివిధానాలు కమిషనర్ ద్వారా కౌన్సిలర్లకు తెలియజేశాం.

'పల్స్‌పోలియో'కు స్పందన

- పకడ్బందీ ఏర్పాట్లు చేసిన అధికారులు
- కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రజాప్రతినిధులు



కాగజ్‌నగర్‌లో పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే హరీష్‌బాబు

జిల్లా వ్యాప్తంగా ఆదివారం పల్స్‌పోలియో కార్యక్రమం నిర్వహించారు. ఇందుకుగాను వైద్య ఆరోగ్యశాఖ పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. అప్పుడే పుట్టిన శిశువుల నుంచి ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పో లియో చుక్కలు వేశారు. ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలియో చుక్కల కార్యక్రమం చేపట్టారు.

ఆసిఫాబాద్ రూరల్, మార్చి 3: ఎల్లారం గ్రామ పంచాయతీలో ఎంపీపీ అరిగెల మల్లికార్జున్ ఆదివారం పల్స్ పోలియోను ప్రారంభించారు. ఐదు ఏళ్ల లోపు పిల్లలకు తప్పని సరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. వీరితో పాటు ఎల్లారం ఎంపీటీసీ నిర్మల, మాజీ సర్పంచ్ సీతారాం, మాజీ ఉప సర్పంచ్ చంద్రశేఖర్, మెడికల్ ఆఫీసర్ వినోద్, హెల్త్ సూపర్‌వైజర్ ఉత్తం, సూపర్‌వైజర్ గోవర్ధన్, అంగన్‌వాడీ టీచర్ వెంకటమ్మ, ఆశా కార్యకర్త భారతి, గ్రామ అధ్యక్షుడు నానయ్య తదితరులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్: పోలియో రహిత సమాజం కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు తెలిపారు. ఆదివారం స్థానికంగా పోలియో చుక్కల కార్యక్రమంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

కెరమెరి: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఆదివారం జరిగిన పల్స్ పోలియో విజయవంతం అయింది. మండలంలో 0-5 పిల్లలు 4,418 మందికి గాను 3,979 మందికి పోలియో చుక్కలు వేసినట్లు ఫార్మసిస్ట్ ఖలీల్ తెలిపారు. కాగా కెరమెరి బస్టాండ్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన కేంద్రంలో ఎంపీపీ మోతిరాం పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. 96 కేంద్రాలలో పోలియో కేంద్రాలు ఏర్పాటు చేశారు. 178 మంది సిబ్బందిని వినియోగించారు. కార్యక్రమంలో ఎంపీఓ అంజద్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

వాంకిడి: మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్య శాలలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని జడ్పీటీసీ అజయ్‌కుమార్, ఎంపీపీ విమలా బాయి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలియో రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ పాటు పడాలని కోరారు. ప్రతి గ్రామంలో అంగన్‌వాడీ, ఆశా, వైద్య సిబ్బంది సందర్శించి ఐదేళ్ల లోపు పిల్లలను గుర్తించి పోలియో చుక్కలు వేయాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి వినయ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

సిర్పూర్(యు): మండల వ్యాప్తంగా పల్స్‌పోలియో కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంల్లో అదనపు కలెక్టర్ దీపక్ తివారీ(స్థానిక సంస్థలు) పిల్లలకు పల్స్‌పోలియో చుక్కల మందు వేశారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డాక్టర్ తూకారాం, అదనపు జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుధాకర్‌నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆత్రం భగవంత్‌రావు, మండల వైద్యాధికారి సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

జైనూర్: మండల కేంద్రంలో ఆదనపు కలెక్టర్ దీపక్ తివారి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఆదేవిధంగా పీహెచ్‌సీలో సహకార చైర్మెన్ కొడప హన్నుపటేల్, గ్రామ పంచాయతీలో మాజీ సర్పంచ్ మేస్రాం పార్వతీబాయి, ఎంపీడీవో ప్రభుదయ, తహసీల్దార్ తిరుపతి, జంగాంలో వైస్ ఎంపీపీ చిర్లే లక్ష్మణ్, లేండిజాలాలో ఎంపీపీ కుంర తిరుమల, బస్టాండ్ ఆవరణంలో కేంద్రంలో ఎస్ఐ సందీప్ కుమార్, వైద్యాధికారి జితేందర్ రెడ్డి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

లింగాపూర్: మండలంలో పల్స్‌పోలియె కార్యాక్రమం సజావుగా సాగిందని లింగాపూర్ పీహెచ్ డాక్టర్ ఆజీమ్ అన్నారు. మండలం మెత్తంలో 29 పోలియె క్రేలను ఏర్పటు చేశామని చెప్పారు. మెత్తం 1,490 మంది ఐదేళ్లలోపు పిల్లులు ఉన్నారని చెప్పారు. ఇందులో ఆదివారం 1.390 మంది పిల్లలకు పోలియోచుక్కలు వేశామని అన్నారు. మిగిలిన వారికి ఇంటింటికి వెళ్లి వేస్తామని తెలిపారు.

సిర్పూర్(టి): ఐదేళ్ల లోపు గల చిన్నారులకు తప్పని సరిగా పోలియో చుక్కలు వేయించాలని డాక్టర్ నవత అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సిర్పూర్(టి) మండలంలో 25 బూత్‌లను ఏర్పాటు చేసి చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్నట్లు ఆమె తెలిపారు. ముఖ్య కూడళ్లతో పాటు బస్టాఫ్, డౌనల్ ఏరియా, రైల్వే స్టేషన్ తదితర కేంద్రాల్లో తల్లితండ్రులు ప్రయాణిస్తూ చిన్నారులను గుర్తించి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ నవత, సూపర్‌వైజర్ పద్మావతి, సునీత, హెల్త్ అసిస్టెంట్ లాల్‌సింగ్, నాయకులు ఇప్తుతుస్సెన్ తదితరులు పాల్గొన్నారు.



జైనూర్‌లో పల్స్ పోలియోను ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్

పెంచికలపేట: మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. అయిదు సంవత్సరాల లోపు పిల్లలందరికి ఆయా గ్రామాల్లో ఏర్పాటుచేసిన కేంద్రాల్లో పోలియో చుక్కలు వేశారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జడ్పీటీసీ సరిత కార్యక్రమాన్ని ప్రారంభించి పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పోలియ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు పాటు పడాలని అన్నారు. ఆయా గ్రామాల్లో అంగన్‌వాడీ, ఆశా, హెల్త్ సిబ్బంది పల్స్ పోలియోను విజయవంతం చేసేలా అవగాహన కల్పిస్తూ చుక్కల మందులు వేశారు.

చింతలమానేపల్లి: పోలియో రహిత సమాజానికి ప్రతి ఒక్కరు పాటు పడాలని ఎంపీపీ నానయ్య అన్నారు. మండల కేంద్రంలో అయిదేళ్ల లోపు చిన్నారులకు వైద్య సిబ్బందితో కలిసి పిల్లలకు చుక్కల మందు వేసి పల్స్ పోలియోను ప్రారంభించారు. అన్ని గ్రామాల్లో ఆశా, అంగన్‌వాడీ, హెల్త్ సిబ్బంది పల్స్ పోలియోను విజయవంతం చేసేలా అవగాహన కల్పిస్తూ చుక్కల మందులు వేశారు.

బెజ్జూరు: పోలియో రహిత సమాజంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సీతారాం అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అయిదేళ్ల లోపు ప్రతి ఒక్కరికి పోలియో చుక్కలు వేయాలని సిబ్బందికి సూచించారు. మూడు రోజుల పాటు కార్యక్రమాన్ని కొనసాగించి పోలియో చుక్కలు వేయని వారికి పోలియో చుక్కలు వేసేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది డాక్టర్ ఐజాక్, కమల, అయేషా తదితరులు పాల్గొన్నారు.

దహెగాం: మండల వ్యాప్తంగా 92,5 శాతం మందిల పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేసినట్లు వైద్యాధికారిణి స్పందన తెలిపారు. మండలంలో 3,760 మందికి పిల్లలు ఉండగా 3411 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు తెలిపారు. మరో రెం డు రోజులు ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు.

కౌటాల: మండలంలో పల్స్ పోలియో విజయవంతం అయినట్లు డాక్టర్ నవత తెలిపారు. మండలంలో 2600 మంది చిన్నారులకు గాను 2452 మందికి పోలియో చుక్కలు వేయగా 94 శాతం పూర్తైనట్లు తెలిపారు. మిగిలిన వారికి సోమ, మంగళవారాల్లో ఇంటింటికి తిరిగి వంద శాతం పూర్తి చేస్తామని తెలిపారు.



లింగాపూర్‌లో చుక్కల మందు వేస్తున్న వైద్య సిబ్బంది



ఆసిఫాబాద్ మండలం ఎల్లారంలో పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ



సిర్పూర్(టి)లో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న డాక్టర్ నవత

హత్య కేసులో నిందితుడి అరెస్టు

కాగజ్‌నగర్, మార్చి 3: కాగజ్‌నగర్ మండలంలోని మండువా గ్రామానికి చెందిన రోజా(25)అనే యువతిని హత్య చేసిన కేసులో ఈసుగాం పోలీసులు విలేజి నంబరు 13కు చెందిన సాగర్ మండల్‌ను ఆదివారం అరెస్టు చేశారు. సీఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. మండువాకు చెందిన రోజాతో ఈసుగాం విలేజ్ నంబరు13కు చెందిన సాగర్‌కు కొంత కాలం క్రితం పరిచయం ఏర్పడింది. సాగర్ రోజాను పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. అనంతరం సాగర్‌కు పెళ్లి సంబంధాలు చూస్తున్నారని రోజాకు తెలియడంతో గత నెల 28న ఆమె అతడిని నిలదీసింది. తన పెళ్లికి అడ్డుగా రోజా ఉందని గొంతునులిమి చంపివేసినట్లు నిందితుడు అంగీకరించాడని తెలిపారు. ఈ మేరకు సాగర్‌పై ఈసుగాం ఎస్సై రామన్‌కుమార్ హత్య, ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి రిమాండుకు తరలించినట్టు సీఐ వివరించారు.

క్రీడలతో స్నేహభావం పెరుగుతుంది



క్రీడాకారులతో ఎస్పీ సురేష్‌కుమార్

ఆసిఫాబాద్, మార్చి 3: క్రీడలతో యువతకు ఇతర ప్రాంతాల వ్యక్తులతో స్నేహభావం పెరుగుతుందని ఎస్పీ సురేష్‌కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పోలీసు హెడ్ క్వార్టర్‌లో మూడు రోజులుగా కొనసాగుతున్న క్రికెట్ పోటీలు ఆదివారం ఫైనల్ నిర్వహించారు. మ్యాచ్‌లో ఆర్మ్‌డ్ పోలీస్ టీమ్‌పై స్పెషల్ పార్టీ పోలీసు టీం 45 పరుగుల తేడాతో గెలుపొందింది. ఆర్మ్‌డ్ పోలీస్ టీమ్‌పై స్పెషల్ పార్టీ పోలీసు టీం మధ్య హోరాహోరీ పోరు జరిగింది. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన స్పెషల్ పార్టీ పోలీసు టీం నిర్ణీత 15 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి 161 పరుగులు చేసింది. చుంచు మహేష్ 71 పరుగులు, నాగేంద్రబాబు 46 పరుగులతో రాణించారు. 62 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన ఆర్మ్‌డ్ పోలీసు టీం 15 ఓవర్లలో 116 పరుగులు చేసింది. విజేత జట్టు సభ్యులను ఎస్పీ అభినందించారు.

ప్రజలు పోలీసులకు సహకరించాలి



వాంకిడిలో కవాతు నిర్వహిస్తున్న రాపిడ్ యాక్షన్ ఫోర్స్

వాంకిడి మార్చి 3: సమాజంలో శాంతిభద్రతలను పరిరక్షించేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని సీఐ శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం రాపిడ్ యాక్షన్ పోర్స్ కేంద్ర బలగాలు కవాతు నిర్వహించాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి వర్గ బేదాలు, అల్లర్లు జరగకుండా ఉండేందుకు ప్రజలకు అవగాహన కల్పించేందుకు కవాతు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మండలంలో ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించినా గొడవలు సృష్టించాలని, చూసినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. కవాతు మండలంలోని ప్రధాన వీధుల గుండా కొనసాగించారు. కార్యక్రమంలో ఎస్సై సాగర్, సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగులను ప్రభుత్వం ఆదుకోవాలి



మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడివయ్య

కాగజ్‌నగర్, మార్చి 3: దివ్యాంగులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడివయ్య అన్నారు.. ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దివ్యాంగుల హక్కులను అమలు చేయాలన్నారు. జిల్లా గౌరవ అధ్యక్షుడు ముంజం ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ కొలువుల్లో దివ్యాంగులకు ప్రత్యేక కేటగిరితో నియమకాలు చేపట్టాలన్నారు. దివ్యాంగుల సమస్యలను పరిష్కరించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ప్రదీప్, రాజేష్, జాకీర్, ఆశోక్, లక్ష్మి, సంతోష్, ప్రమీల, ఉప్పరి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని పర్యటనకు జన సమీకరణ

జైనూర్, మార్చి3: ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ప్రధానమంత్రి పర్యటన నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ నాయకులు మండలం నుంచి భారీ జన సమీకరణ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని మారుమూల గ్రామాల్లో నాయకులు తిరిగి ప్రధాని నరేంద్ర మోదదీ ఆదిలాబాద్‌కు వస్తున్నారని భారీ బహిరంగ సభకు పెద్ద మొత్తంలో తరలిరావాలని వారు ప్రజలకు సూచిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. మరెన్నో పథకాలు అమలు చేసెందుకు ప్రధాని మోదీ ఆదిలాబాద్ పర్యటనకు రానున్నారని బహిరంగ సభలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయ వంతం చేయాలని వారు కోరారు. మండలం నుంచి 20 వేల మందిని మోదీ బహిరంగ సభకు తరలించేందుకు ఏర్పాట్లు చేశామని పార్టీ మండల అధ్యక్షుడు కోట్నాక దౌలత్‌రావ్, జిల్లా నాయకులు ఆత్రం భీంరావ్ తెలిపారు.

రాజురా ఎమ్మెల్యేకు ఆహ్వానం

కౌటాల, మార్చి 3: కౌటాల మండలం తాటిపల్లి కుల్తాలోని హనుమాన్ మందిరంలో మహాశివరాత్రి జాతరకు రావాలని కోరుతూ మహారాష్ట్ర రాజురా ఎమ్మెల్యే సుభాష్ బావు దోటేకు ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మారుతి, తిరుపతి, ప్రవీణ, నితీష్, మనిరాం, వానుపటేల్, సునీల్, దత్తు తదితరులు పాల్గొన్నారు.

చెరుకు సాగు వైపు రైతుల చూపు

- ప్రభుత్వం చేయూతనిస్తే మరింత పెరిగే అవకాశం



కెరమెరిలో రైతులు సాగు చేస్తున్న చెరుకు పంట

కెరమెరి, మార్చి 3: పత్తి పంటతో సరైన గిట్టుబాటు కాక మండల రైతాంగం చెరువు సాగు వైపు ఆసక్తి కనబరుస్తున్నారు. కాగా పండించిన పంటకు మార్కెటింగ్ సౌకర్యం లేక పోవడం వల్ల రైతులు చేసేది ఏమిలేక సొంతగా జూస్ సెంటర్లు ఏర్పాటు చేసి పండించిన చెరుకును విక్రయించుకునే పరిస్థితి నెలకొంది. చెరుకు పంట ఒక సారి నాటినట్లయితే మూడు సంవత్సరాల వరకు పంట వస్తుంది. ఈ పంట సాగుకు సంవత్సరానికి రెండు సార్లు ఎరువులు, నెలకు రెండు సార్లు నీరు పంటకు అందించినట్లయితే సరిపోతుంది. కాగా ఈ ప్రాంతంలో చక్కర తయారీ పరిశ్రమ లేక పోవడంతోనే జ్యూస్ సెంటర్లు ఏర్పాటు చేసుకొని వేసవిలో ఆదాయం పొందుతున్నారు. మండలంలోని గోయగాం, ధనోర, అనార్‌పల్లి గ్రామాల్లో రైతులు చెరుకు సాగు చేస్తున్నారు. గోయగాం గ్రామానికి చెందిన శంకర్ అనే యువ రైతు తన సొంత వ్యవసాయ చేనులో సుమారు ఎకరం భూమిలో చెరుకు సాగు చేస్తూ వేసవిలో జూస్ సెంటర్ నడుపుతూ అదనపు ఆదాయం పొందుతున్నాడు. అలాగే ధనోర గ్రామంలో మరో రైతు మహ్మద్ ముక్రా మహారాష్ట్రలోని లాతూర్ ప్రాంత వాసి లాతూర్ ప్రాంతంలో 90 శాతం రైతులు చెరుకు సాగు చేయడం చూసి ఆయన ధనోరలో ఉన్న బంధువుల గ్రామంలో నివాసం ఏర్పర్చుకొని ఆసిఫాబాద్- ఆదిలాబాద్ రోడ్డు పక్కనే వ్యవసాయ చేను కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తూ చెరకుతో పాటు కూరగాయలు, మొక్కజొన్న, పెసర, ఇతర పప్పు దినుసులు పండిస్తూ ఈ ప్రాంత రైతులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాడు. రైతు రూ.25 వేల పెట్టుబడితో చెరుకు విత్తనాలు నాటాడు. ఇతర ఖర్చులు పోను ఎకరానికి సుమారు రూ.60 వేల వరకు ఆదాయం వస్తుందని రైతులు చెబుతున్నారు.

జీరో విద్యుత్ బిల్లుల పంపిణీ



సీతారాంపల్లిలో జీరో బిల్లును అందిస్తున్న చైర్మన్ వేణు

నస్పూర్, మార్చి 23: కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల్లో భాగంగా గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ బిల్లులు కలిగిన ప్రతీ వినియోగదారుడికి ఆదివారం అందించారు. మున్సిపాలిటీలోని సీతారాంపల్లి 20వ వార్డులో జీరో విద్యుత్ బిల్లులను అందజేసినట్లు మున్సిపల్ చైర్మన్ సుర్మిళ్ళ వేణు తెలిపారు. విద్యుత్ శాఖ ఏఈ రాంమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

జీవితంపై విరక్తితో యువకుడి ఆత్మహత్య

ధర్మపురి, మార్చి 3: ధర్మపురి మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన బిసగోని వెంకటేష్ (29) అనే యువకుడు అప్పుల బాధతో జీవితంపై విరక్తి చెంది ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ ఉదయ్‌కుమార్ తెలిపారు. తొమ్మిది ఏళ్ల క్రితం బతుకు దెరువు కోసం జగిత్యాలకు వెళ్లిన వెంకటేష్ అక్కడే డ్రైవర్‌గా పని చేశాడు. మద్యానికి బానిసై అప్పుల పాలై స్వగ్రామానికి చేరుకున్నాడు. ఏ పని చేయకుండా మద్యం తాగి జీవితంపై విరక్తి చెంది ధర్మపురి పట్టణంలో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వెంకటేష్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. వెంకటేష్ భార్య లావణ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

బావిలో దూకి వృద్ధురాలి ఆత్మహత్య

కాల్వశ్రీరాంపూర్, మార్చి 3: బావిలో దూకి వృద్ధురాలు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. జీలుక వెంకటమ్మ(85) కొన్నేళ్లుగా అనారోగ్యానికి గురై ఇంటి వద్దనే ఉంటోంది. జీవితంపై విరక్తి చెంది శనివారం రాత్రి ఇంటి పక్కన ఉన్న చేదబావిలో దూకింది. ఆమె కుమారుడు కొమురయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఓంకార్ తెలిపారు.

ప్రశాంతంగా ఎంజేపీ బ్యాక్‌లాగ్ సెట్


పరీక్ష రాస్తున్న విద్యార్థులు

మంచిర్యాల కలెక్టరేట్, మార్చి 3: మహాత్మాజ్యోతి బాపూలే గురుకులాల్లో 6, 7, 8 తరగతుల్లో మిగిలి ఉన్న సీట్ల భర్తీకి ఆదివారం నిర్వహించిన బ్యాక్‌లాగ్ సెట్ ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా కన్వీనర్ సేరు శ్రీధర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 1975 మంది విద్యార్థులు దర ఖాస్తు చేసుకోగా జిల్లాలోని 8 పరీక్ష కేంద్రాల్లో 1768 మం ది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. జిల్లాలోని పరీక్ష కేంద్రాలను అబ్జర్వర్ తిరుపతిరెడ్డి పరిశీలించారు.

40 క్వింటాళ్ల రేషన్‌బియ్యం పట్టివేత

కాసిపేట, మార్చి 3 : మండలంలోని దేవాపూర్ చెందిన తాజ్ ఇంట్లో నిల్వ ఉంచిన 40 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని ఆదివారం పట్టుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ ఎస్‌ఐ లచ్చన్న తెలిపారు. ఆయన మాట్లాడుతూ రేషన్ బియ్యం తక్కువ ధరకు కొనుగోలు చేసి ఇతర ప్రాంతాల్లో ఎక్కువ రేటుకు అమ్ముతున్నాడన్నారు. అక్రమంగా బియ్యం నిల్వ ఉంచాడనే సమాచారం మేరకు దాడి చేసి బియ్యాన్ని స్వాధీనం చేసుకుని దేవాపూర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ పున్నంచందు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

భీమారం, మార్చి 3: భీమారం మండల కేంద్రంలో కాకా వెంకటస్వామి స్మారకార్థం నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను భీమారం ఎంపీటీసీ చేకుర్తి సరోజ, కాంగ్రెస్ జిల్లా నాయకుడు సత్యనారాయణరెడ్డిలు ఆదివారం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ తాలూకా స్థాయిలో నిర్వహిస్తున్న పోటీల్లో 36 జట్లు పాల్గొననున్నాయని తెలిపారు. మొదటి బహుమతి రూ. 15 వేలు, రెండవ బహుమతి రూ. 10 వేలు అందజే యడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చేకుర్తి సందీప్‌రెడ్డి,దీప్తి, రవి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి


బూత్ లెవల్ నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

మందమర్రి టౌన్, మార్చి 3: ప్రభుత్వం ప్రవే శపెట్టిన ఆరు గ్యారంటీల ఆవశ్యకతతోపాటు మూడు నెలల్లో చేపట్టిన సంక్షేమం గురించి ప్రజలకు వివరించాల్సిన బాధ్యత బూత్ లెవల్ నాయకులపై ఉందని ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామి తెలిపారు. శ్రీకృష్ణ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన బూత్ లెవల్ నాయ కుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తన గెలుపునకు కృషి చేసిన ప్రతీ ఒక్కరికి తాను రుణపడి ఉంటానన్నారు. పార్లమెంట్ ఎన్నిక లను కూడా చాలెంజ్‌గా తీసుకొని పని చేయా ల్సిన బాధ్యత ఉందన్నారు. రాష్ట్రంలో 15 సీట్లలో విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. ఆయా బూత్‌లలో అధిక ఓట్లు రాబట్టే విధంగా పని చేయాలని పేర్కొన్నారు. ఎలాంటి సమస్య లు ఉన్నా తాను స్పందిస్తానని తెలిపారు. ఎవరు ఫోన్ చేసినా వారితో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. త్వరలోనే మందమర్రిలో నాయకుల, కార్యకర్తల సమా వేశాలు నిర్వహిస్తానని తెలిపారు. మాజీ ఎమ్మె ల్యే నల్లాల ఓదెలు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్ని కల్లో ఏ విధంగా పని చేశారో పార్లమెంట్ ఎన్నికల్లో కూడా అలాగే పని చేయాలన్నారు. ప్రతిపక్ష పార్టీల విమర్శలను తిప్పికొడుతూ ముఖ్యమంత్రి చేపడుతున్న ప్రజాహిత కార్యక్ర మాలను వివరించాలని పేర్కొన్నారు. నాయ కులు గుడ్ల రమేష్, సొత్కు సుదర్శన్, దుర్గం నరేష్, మహంత్ అర్జున్, ఇసాక్, నర్సింగ్, జావేద్‌ఖాన్, కడారి శ్రీనివాస్, పోలు శ్రీనివాస్, మంద తిరుమల్, కాసర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

మహా శివరాత్రి ఏర్పాట్ల పరిశీలన


ఏర్పాట్లపై చర్చిస్తున్న మున్సిపల్ చైర్మన్, జీఎం

నస్పూర్, మార్చి 23: మహా శివరాత్రి పర్వ దినం సందర్భంగా నస్పూర్ పట్టణం సీతారాం పల్లి గోదావరి నది వద్ద భక్తుల సౌకర్యార్థం చేపట్టే ఏర్పాట్లపై ఆదివారం మున్సిపల్ చైర్మన్ సుర్మిళ్ళ వేణు, శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ సంజీవ్ రెడ్డి, కమిషనర్ సతీష్‌లు పరిశీలించారు. ఈ నెల 8న శివరాత్రి జాతరకు సీతారాం పల్లి రేవులో దాదాపు లక్ష మందికి పైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచ రిస్తారు. నది తీరంలో చేపట్టాల్సిన పనులపై అధికారులతో చర్చించి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సీసీసీ కార్నర్ నుంచి గోదావరి నది వరకు చేపట్టాల్సిన పనులను జీఎంతో చర్చించారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం డైరెక్టర్ దర్ని మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

'లఖ్‌పతి దీదీ' పథకంపై అవగాహన

నెన్నెల, మార్చి 3: స్వయం సహాయక సం ఘాల మహిళలకు ఆర్థిక చేయూతతోపాటు జీవనోపాదులు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం లఖ్‌పతి దీదీ పథకాన్ని అమలు చేస్తోందని సెర్ప్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సంజీవ్ అన్నారు. అర్హులను గుర్తించి ప్రతీ మహిళకు లక్ష రూపా యల ఆదాయం అందించేలా చర్యలు చేపట్టాల ని కోరారు. ఆదివారం లఖ్‌పతి దీదీ పథకంపై వీఏవోలకు శిక్షణ ఇచ్చారు. ప్రతీ వీవోఏ పరి ధిలో 80 మంది మహిళలను రెండేళ్ల కాలంలో లక్షాధికారులను చేసేలా కార్యాచరణ రూపొం దించుకోవాలన్నారు. శిక్షకులు, ఏపీఎం ప్రకాష్ గౌడ్, విజయలక్ష్మి, సీబీవో ఆడిటర్ ఆంజనే యులు, సీసీలు శ్రీనివాస్, కమలాకర్, గంగ రాజు, సువర్ణ, శకుంతల పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

మందమర్రి టౌన్, మార్చి 3: నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని, ప్రతీ ఒక్కరు నివాసాలకు అమర్చుకో వాలని సీఐ శశిధర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం రాజన్నలవాడలో రాజన్నల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించారు. సీఐ మాట్లాడుతూ రూ.50 వేల ఖర్చుతో సీసీ కెమెరాలను ఏర్పర్చుకోవడం గొప్ప విషయమన్నారు. ఒక సీసీ కెమెరా పది మంది పోలీసులతో సమానమన్నారు. రాజన్నల సంఘాన్ని ఆయన అభినందించారు. ఎస్సై రాజశేఖర్, శంకర్, మొగిలి కనకయ్య, ప్రధాన కార్యదర్శి జక్కుల సమ్మయ్య, కార్యదర్శి మొగిలి కుమార్, కోశాధికారి మొగిలి సంపత్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీఐ శశిధర్‌రెడ్డి

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి



పాఠశాలలో నృత్యాలు చేస్తున్న చిన్నారులు

దండేపల్లి, మార్చి 3: విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఎంఈవో కాసుల రవీందర్ అన్నారు. శనివారం రాత్రి మ్యాదరిపేటలో బ్రిలియంట్ కిడ్జి స్కూల్ వార్షికోత్సవం జరిగింది. ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుంటేనే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. పాఠశాల చైర్మన్ సిరిపురం సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులకు డిజిటల్ బోధన అందించేందుకు కృషి చేస్తామన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. బ్రిలియంట్ మోడల్ స్కూల్ రీజినల్ మేనేజర్ శివరంజని, ఇన్‌చార్జి ప్రిన్సి పాల్ సౌమ్య, తులసిరామ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వేములవాడ పదపద్య నీరాజనం పుస్తకావిష్కరణ


ప్రశంసా పత్రాలతో సాహితీవేత్తలు

మంచిర్యాల కలెక్టరేట్, మార్చి 3: వేములవాడ పదపద్య నీరాజనం పుస్తకా విష్కరణను ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులు, కవి తుమ్మల మల్లారెడ్డి, కొరిడె విశ్వనాథశర్మలు మాట్లాడుతూ కవిత్వం సమకాలీన సమస్యలకు అద్దం పట్టేలా ఉండాలని సూచించారు. పుస్తకా విష్కరణ సందర్భంగా కవితా పోటీలు నిర్వహించి విజేతలకు నగదు బహుమ తులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. న్యాయ నిర్ణతలు రవీందర్, సురేష్, అల్లాడి శ్రీనివాస్, భరత్, సంతోష్, విజయలక్ష్మి, సదానందం, రాజారెడ్డి, శివ ప్రసాద్, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

మంచిర్యాల కలెక్టరేట్, మార్చి 3 : ఈనెల 8న మహిళ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు జ్యోతి పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఆమె మాట్లాడుతూ ప్రగతి శీల మహిళ సంఘం ఆధ్వర్యంలో మార్క్స్ భవన్‌లో వేడుకలను నిర్వహిస్తామని, విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో అరుణ, మహేశ్వరి, రాజేశ్వరి, మంగ, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

ఇరుకు రోడ్డుతో అవస్థలు

- రాకపోకలకు వాహనదారుల ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు, నాయకులు
- రోడ్డు విస్తరణ చేపట్టాలని స్థానికుల వినతి



సిర్పూర్(టి) రోడ్డు క్రాసింగ్ వద్ద ఇరుక్కు పోయిన లారీలు(ఫైల్)

సిర్పూర్(టి), మార్చి 3: మండల కేంద్రంలోని ప్రధాన బస్టాండు రోడ్డు ఇరుకుగా మారడంతో వాహనదారులు రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. ఈ రోడ్డు మీదుగా మహారాష్ట్ర, ఎంపీ, యూపీ, ఛత్తీస్ గఢ్, జార్ఖండ్ తదితర రాష్ట్రాలకు వాహనాలు రాకపోకలు సాగిస్తాయి. అంతర్ రాష్ట్ర మహారాష్ట్ర బ్రిడ్జి అయిన మండలంలోని వెంట్రావుపేట-పోడా మీదుగా రోజు వారీగా భారీ లారీలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడురాష్ట్రాలకు నడుస్తున్నాయి. దీంతో మండల కేంద్రంలో ట్రాఫిక్‌కు భారీ అంతరాయం కలుగుతోంది. ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులు ఈ రోడ్డును విస్తరించక పోవడమే ప్రధాన కారణమని ద్విచక్ర వాహనదారులు చెబుతున్నారు. కాగజ్‌నగర్ ఎక్స్ రోడ్డు నుంచి సిర్పూర్(టి) బస్టాండు వరకు డబుల్‌రోడ్డు మంజూరు అయిందని అధికారులు, నాయకులు చెబుతున్నారే తప్ప రోడ్డు పనులు మాత్రం ప్రారంభం చేయడంలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలోనే ఈ రోడ్డు వెడల్పు చేయాలని మడలవాసులు అధికారులు, ప్రజాప్రతిని ధులకు విన్నవించినా వారు పట్టించుకోవడం లేదని ఇప్పటికైనా ఆర్‌అండ్‌బీ అధికారులు, ఎంపీ, ఎమ్మెల్యేలు ప్రభుత్వం చపడుతున్న స్పెషల్ డ్రైవ్ మండలాధికారులు దీనిపై స్పందించి రోడ్డు వెడల్పు చేపట్టి ట్రాఫిక్ సమస్యను తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.

● మధ్యలో రైల్వే గేటుతో..

దీనికి తోడు వెంపల్లి రైల్వే గేటు వద్ద పై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి కాక పోవడందీంతో గేటు వద్ద తరుచుగా మూసి వేయడంతో ఒక్క సారిగానాలుగు రైళ్ల క్రాసింగ్ కావడం వల్ల గంట సేపు వరకు ఇరు వైపులా వాహనాలు నిలిచిపోతున్నాయి. ప్రత్యేకంగా 108, అత్యవసర మైన 102 అంబులెన్స్‌లకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని కొన్ని సందర్భాల్లో పలువురు మృత్యువాత పడ్డ సంఘటనలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత కేంద్ర ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజా ప్రతి నిధులు స్పందించి వెంపల్లి రైల్వే గేటు వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తి అయ్యేలా కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

విశ్రాంత ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం


సమ్మేళనంలో పాల్గొన్న విశ్రాంత ఉద్యోగులు

శ్రీరాంపూర్, మార్చి 3: శ్రీరాంపూర్‌లోని ఆర్‌కె 7 గనిలో 1976 నుంచి 2024 వరకు పనిచేసి రిటైర్ అయిన మైనింగ్ సిబ్బంది, అధికారులు ఆదివారం సీసీసీలోని సింగరేణి అధికారుల సంఘం క్లబ్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్య అతిథిగా శ్రీరాంపూర్ జీఎం బి సంజీవరెడ్డి హాజర య్యారు. ఉద్యోగులు ఒక్కచోట చేరి గత స్మృతులను నెమరువేసకున్నారు. వైవాహి క, ఉద్యోగ, జీవిత విశేషాలు, కుటుంబ నేపథ్యాలను చెప్పుకుంటూ ఒకరికొకరు పరిచయం చేసుకున్నారు. వేర్వేరు ప్రాంతాల్లో ఉంటున్న వారు ఒక్కచోట చేరి సంతోషంగా గడిపారు.రిటైర్డ్ డైరెక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ, తాను అధికా రి నుంచి డైరెక్టర్ వరకు ఎదగడానికి ఆర్‌కె 7 గని ఉపయోగపడిందని గుర్తు చేసుకున్నారు. ఆ గనిలో పనిచేసిన వారంతా ఉన్నతస్థానాలకు ఎదిగారని తెలిపారు. కార్యక్రమంలో రామగుండం రీజియన్ జీఎం(రక్షణ) రఘుకుమార్, రిటైర్డ్ సీజీఎం బానోత్ చంద్రు, రిటైర్డ్ జీఎంలు రాంరెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, వీరస్వామి, రిటైర్డ్ డీజీఎం ఆర్‌సిబి రాజ్, ఆర్‌కె 7 గ్రూప్ ఏజెంట్ రాముడు, క్వాలిటీ మేనేజర్ వెంకటేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద బీమా..కార్మికులకు ధీమా

● యూనియన్ బ్యాంకుతో యాజమాన్యం ఒప్పందం

మందమర్రి టౌన్, మార్చి 3: సింగరేణి కార్మికులు గని, లేదా బయట ప్రమాదవశాత్తు మరణిస్తే కోటిరూపాయల ప్రమాద బీమా పథకాన్ని యూనియన్ బ్యాంకుతో సింగరేణి యాజమా న్యం ఒప్పందం చేసింది. ఈ బ్యాంకులో ఖాతాదారుగా ఉన్న వారందరికీ ఇది వర్తించనుంది. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమక్షంలో సీఎండీ బలరాం ఒప్పందకాపీలను అందుకున్నారు. ఈ బీమాతో కార్మిక కుటుంబాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. మిగతా బ్యాంకులో ఉన్న ఖాతాదారులకు కూడా ఇది వర్తింపజేయాలనే డిమాండ్ తెరపైకి వస్తోంది. బ్యాంకుతో జరిగిన ఒప్పందాలు ప్రధానంగా ఉద్యోగి రిటైర్డ్ అయిన తర్వాత పెన్షన్‌ఖాతాలు ఈ బ్యాంకులో కొనసా గించడం వల్ల 70ఏండ్ల వరకు అందుతుంది. ఉద్యోగుల జీతంతో సంబంధం లేకుండా కోటి రూపాయల ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. డెబిట్ కార్డును నెలలో ఒకసారి వాడడం ద్వారా అదనంగా 15లక్షల రూపాయల బీమా ప్రయోజనం కలుగుతుంది. ఒక్క రూపాయి చెల్లించే అవసరం లేకుండా ప్రమాద బీమా అందించేలా ఒప్పందం జరిగింది. అగ్ని ప్రమాదం, ప్లాస్టిక్ సర్జరీ జరిగితే 2 లక్షల వరకు ఆర్థిక సహాయం అందనుంది. ప్రమాదంలో మరణించిన ఉద్యోగి మృతదేహాన్ని తరలించేందుకు ఆర్థిక సహాయాన్ని బ్యాంకు అందిచనుంది. ప్రమాదంలో ఉద్యోగి చనిపోయిన సమయానికి వారి ఇంట్లో గ్రాడ్యుయేట్ చదివిన పిల్లలు ఉంటే ఆరు లక్షల రూపాయల సదుపాయం అందనుంది. యూనియన్ బ్యాంకు ఏటీఎం అపరిమితంగా వినియోగించుకున్నా దీనిపై ఎలాంటి చార్జీలు ఉండవు. 25లక్షలకు పైగా గృహరుణంపై ప్రాసెసింగ్ ఫీజు మినహాయింపు ఇవ్వనుంది. గృహ రుణం వడ్డీ 5శాతం ప్రత్యేక కన్సెషన్ అందించనుంది. వాహనాలపై 10శాతం ప్రత్యేక రాయితీ, విదేశీ విద్యకోసం తీసుకునే రుణాలకు జీరో బ్యాలెన్స్ ఖాతాలు కూడా తెరిచేందుకు అవకాశం కల్పించింది. దీంతో అధికశాతం కార్మికులు యూనియన్ బ్యాంకు సేవల వినియోగం కోసం ఖాతాలు తెరిచేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఈ ఒప్పందం సింగరేణిలో చారిత్రాత్మకంగా నిలిచిపోనుంది.

కార్మికుల పక్షపాత ప్రభుత్వం..

తమ ప్రభుత్వం కార్మికుల పక్షపాత ప్రభుత్వం. కార్మిక సంక్షే మానికి పెద్ద పీట వేస్తుంది. కోటి ప్రమాద భీమా పథకం తమ ప్రభుత్వ హయాంలో అమలు చేయడంతో కార్మికులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. గతంలో ప్రభుత్వ హయాంలో కార్మికుల గ్రూపు ఇన్సురెన్స్ స్కీములను తీసుకువచ్చాం. భవిష్య త్‌లో ఆర్థికపరమైన ప్రయోజనాలను చేకూరుస్తాం.

- జనక్ ప్రసాద్, సెక్రెటరీ జనరల్

సింగరేణి కార్మికులకు లాభదాయకం..

సింగరేణి కార్మికులకు కోటి ప్రమాదబీమా పథకం ఎంతో ఉపయోగకరం. తాము గుర్తింపు సంఘంగా ఎన్నికైన తర్వాత ఈ పథకం ప్రభుత్వం ఒప్పందం చేయడం వెనుక మా పాత్ర ఎంతో ఉంది. కార్మికుల హక్కులు కాపాడడంలో తాము ఎప్పు డూ ముందుంటాం. ఇతర బ్యాంకులు కూడా ప్రమాద బీమా పథకం సంబంధించి దృష్టి సారించాలి.

- సీతారామయ్య, గుర్తింపు సంఘం అధ్యక్షుడు

ప్రశాంతంగా ఎంజేపీ ప్రవేశ పరీక్ష


పరీక్ష రాస్తున్న విద్యార్థులు

ఆసిఫాబాద్ రూరల్, మార్చి 3: మహాత్మజ్యోతిబాపూలే వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ గురుకుల బాలుర, బాలికలకు 6,7, 8 బ్యాక్ లాగ్ ఖాళీల భర్తీకి 2024-25 విద్యా సంవత్సరం ప్రవేశాల కోసం ఆదివారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష జిల్లాలో ప్రశాంతంగా ముగిసింది. జిల్లాలోని 8 పాఠశాలల్లో బ్యాక్ లాగ్ ఖాళీల భర్తీ కోసం నిర్వహించిన ఈ పరీక్షకు 2,138 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని ప్రిన్సిపాల్, కన్వీనర్ వెంకటప్రసాద్ పేర్కొన్నారు. 6వ తరగతి కోసం 1,086 దరఖాస్తు చేసుకోగా 1,001 మంది, 7వ తరగతిలో 594 మంది దరఖాస్తు చేసుకోగా 549 మంది, 8వ తరగతికి 458 మంది దరఖాస్తు చేసుకోగా 425 మంది హాజరైనట్లు తెలిపారు.

కొలాం గిరిజనులకు దుస్తుల పంపిణీ

ఆసిఫాబాద్ రూరల్, మార్చి 3: మండలంలోని మానిక్‌గూడ(కొలాంగూడ) గ్రామం లో ఆదివారం లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ హన్మండ్ల రాజారెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా 60 మంది కొలాం గిరిజనులకు చీరలు, పిల్లలకు డ్రెస్‌లు, నోటు పుస్తకాలు, పెన్నులు, యువకులకు షర్టులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఆయనను బ్యాండుమేళాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్థానిక లయన్స్ క్లబ్‌లో సమావేశం అధ్యక్షులు ఉబేద్‌బిన్ యాహియా అధ్యక్షతన నిర్వహించారు.. గవర్నర్ మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి సమాజా నికి దగ్గరలో ఉండాలని సూచిం చారు. కార్యక్రమంలో సభ్యులు నారాయణరెడ్డి, నారాయణ రావు, శంకర్, రమణారెడ్డి, వినాయక్‌రావు, శంకర్, రాజీవ్‌రెడ్డి, సవిత, పద్మ, మమతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రి జాతరకు ఏర్పాట్లు


రోడ్డు చదును చేయిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

కౌటాల, మార్చి 3: మహాశివరాత్రి జాతరను పురస్కరించుకుని మండలంలోని తాటిపల్లి కుల్లా హనుమాన్ ఆలయంలో నిర్వహించే జాతర కోసం ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆదివారం రవాణా సౌకర్యార్థం తాటిప ల్లి శ్మశానవాటిక నుంచి కుల్లాలోని ఆలయం వరకు రోడ్డు పనులు చేపట్టారు.





జిల్లా కేంద్రంలోని రంగంపేట సమీపంలో ఏర్పాటు చేసిన వెంచర్

అనుమతిలేని వెంచర్లు
కొనుగోలుదారుల పాట్లు

- నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు
- వ్యవసాయ భూములను ప్లాట్లుగా విక్రయం
- కొనుగోలు చేసి ఇబ్బందులు పడుతున్న ప్రజలు

ఏసీసీ, మార్చి 3: జిల్లాలో అనుమతి లేని వెంచర్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. వ్యవసాయ భూములను ప్లాట్లుగా మార్చి అమాయ కులకు అంటగడుతూ సొమ్ము చేసుకుంటున్నారు. వాటిని కొనుగోలు చేసిన ప్రజలు రిజిస్ట్రేషన్, ఇంటి నిర్మాణ అనుమతులు, బ్యాంకు లోన్ పొందే సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరికొందరు రియల్టర్లు ధరణి పోర్టల్ ద్వారా పట్టాదారు పాసుబుక్‌తో తహసీల్దార్ కార్యాలయం సిబ్బందితో కుమ్మక్కై గుంట, రెండు గుంటల వంతున మండల రెవెన్యూ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ ద్వారా విక్రయిస్తున్నారు.

● డీటీసీపీ, రెరా అనుమతులు లేకుండా ప్లాట్ల ఏర్పాటు

వ్యవసాయ భూములను ప్లాట్లుగా విక్రయించాలంటే నాలా కన్వర్షన్ ద్వారా ఆర్డీవో నుంచి ఉత్తర్వులు పొందాల్సి ఉంటుంది. అనంతరం డైరెక్టరేట్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ నుంచి అనుమతి పొందాలి. డీటీసీపీ అనుమతి కోసం నీటి పారుదల, రెవెన్యూ, మున్సిపల్ శాఖల నుంచి ధ్రువీకరణ పత్రాలు జత చేయాల్సి ఉంటుంది. వెంచర్‌లో పది శాతం స్థానిక సంస్థలకు రిజిస్ట్రేషన్ చేయాలి. వెంచర్‌కు అప్రోచ్ రోడ్డు 60 ఫీట్లు, లోపల 40 ఫీట్ల రోడ్లు, 33 ఫీట్ల వెడల్పు రోడ్లు ఏర్పాటు చేయా లి. పాఠశాల, పార్కు, గుడి, కమ్యూనిటీ హాలు, హెల్త్ సెంటర్, ఓవర్ హెడ్ ట్యాంకు అవసరాలకు స్థలం కేటాయించాలి. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్లు, విద్యుత్‌లైన్‌లు వంటి అభివృద్ధి పనులు, రియల్‌ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ అనుమతి పొందాల్సి ఉంటుంది. ఇవేవీ లేకుండానే ఇరుకు రోడ్లతో వెంచర్లు వెలుస్తున్నాయి. రియల్టర్లు ప్రభుత్వానికి ఫీజులు, అను మతుల రూపంలో వచ్చే ఆదాయానికి గండి కొడుతూ నిబంధనలు పాటించకుండా ప్లాట్లను విక్రయించి చేతులు దులుపుకుంటున్నారు. వాటిని కొనుగోలు చేసిన ప్రజలు క్రమబద్ధీకరణ, ఇంటి నిర్మాణానికి అనుమతులకు ఫీజులు, పెనాల్టీలు చెల్లించాల్సి వస్తుంది.

● రిజిస్ట్రేషన్ చేయవద్దని లేఖలు రాసిన అధికారులు

జిల్లా కేంద్రంతోపాటు బెల్లంపల్లి, మందమర్రి, క్యాతనపల్లి, నస్పూర్, చెన్నూరు పట్టణాల్లో అక్రమ వెంచర్లు వెలుస్తున్నాయి. వాటిని రిజిస్ట్రేషన్ చేయవద్దని అధికారులు రిజిస్ట్రార్‌కు లేఖలురాశారు. క్యాతనపల్లి మున్సి పల్ కమిషనర్ అనధికారికంగా వెంచర్లు ఏర్పాటుచేసిన పట్టాదారులకు జనవరి 25న నోటీసులు జారీ చేశారు. అలాగే అనధికార లేఅవుట్లలో ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయవద్దని సబ్ రిజిస్ట్రార్‌కు లేఖ రాశారు. జైపూర్ మండల పంచాయతీ ఆఫీసర్ 29న ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయవద్దని లేఖ రాశారు. చెన్నూరు మున్సిపల్ కమిషనర్ కూడా అనధికార లే అవుట్లలో ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయవద్దని జనవరి 30న సబ్ రిజిస్ట్రార్‌కు లేఖ అందించారు. ఫిబ్రవరి 29న మంచిర్యాల మున్సిపల్ కమిషనర్ కూడా ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయవద్దని సబ్ రిజిస్ట్రార్‌కు లేఖ అందించారు. సబ్ రిజిస్ట్రార్‌ను కోరడంతోపాటు అక్రమ వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి గృహ నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయమని పేర్కొన్నారు. అయినప్పటికీ ప్రజలకు అవగాహన లేక రియల్టర్ల వలలో పడి మోసపోతున్నారు.

● డీటీసీపీ తప్పనిసరి నిబంధనతో ఇక్కట్లు

డీటీసీపీ అనుమతి ఉంటేనే ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేస్తామనే నిబంధనతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అవసరానికి పట్టా భూమిని విక్రయించలేక పోతున్నారు. వైద్య ఖర్చులకు పెళ్లిళ్లకు, పిల్లల చదువులకు అప్పులు తీర్చేందుకు, ఇల్లు కట్టుకునేందుకు ఇతర అవసరాలకు సొంత భూమిలో కొంత భాగాన్ని విక్రయించి రిజిస్ట్రేషన్ చేసే అవకాశం లేనం దున నిరాశతో కొట్టుమిట్టాడుతున్నారు. కొన్ని సందర్భాల్లో విక్రయ ఒప్పందం కుదుర్చుకుని కొంత అడ్వాన్సుగా తీసుకున్నప్పటికి రిజిస్ట్రేషన్ కానందున డబ్బులు చెల్లించడం లేదు. కొన్ని సందర్భాల్లో గొడవలు, పంచాయతీలు కూడా అవుతున్నాయి.

అక్రమ వెంచర్లలో ప్లాట్లు కొనవద్దు



- మారుతి ప్రసాద్, మంచిర్యాల మున్సిపల్ కమిషనర్

డీటీసీపీ అనుమతి లేకుండా అనధికారికంగా ఏర్పాటు చేసిన వెంచర్లలో ప్లాట్లను కొనుగోలు చేస్తే ఇంటి నిర్మాణానికి అనుమతులు మంజూరు కావు. పలు ఇబ్బందులు పడాల్సి వస్తుంది. అక్రమ వెంచర్లపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటూ ప్లాట్ల హద్దురాళ్లను తొలగిస్తూ పట్టాదారులకు నోటీసులు ఇస్తున్నాం.

అత్యవసరానికి అమ్ముకోలేక అవస్థలు



- సదువుల శివకుమార్, తీగల్ పహడ్

అత్యవసరానికి పట్టా భూమిలో నుంచి కొంత భాగాన్ని అమ్ముకోలేక అవస్థలు పడుతున్నాం. గత ప్రభుత్వం అనాలోచితంగా తీసుకున్న నిర్ణయాల వల్ల సామాన్య ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుత ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకుంటుందని ఆశిస్తున్నాం.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాలుగో తరగతి ఉద్యోగులు

మంచిర్యాల కలెక్టరేట్, మార్చి 3: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు 1వ తేదీన వేతనాలు చెల్లించడాన్ని హర్షిస్తూ ఆదివారం జిల్లా కేంద్రంలోని నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. సంఘం అధ్యక్షుడు గీట్ల సుమిత్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం సక్రమంగా జీతాలు చెల్లించకపోవడంతో బ్యాంకు ఈఎంఐలు, రుణాలు చెల్లించడానికి ఇబ్బందులు ఎదుర్కొన్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 1వ తేదీన వేతనాలు చెల్లించడం సంతోషంగా ఉందన్నారు. గోవర్ధన్, శ్రీనివాస్, కవిత పాల్గొన్నారు.

బెల్లంపల్లిలో అథ్లెటిక్స్ పోటీలు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న వాకర్స్‌సభ్యులు

బెల్లంపల్లి, మార్చి 3: తిలక్ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గైని అన్నపూర్ణ జ్ఞాపకార్థం ఆమె భర్త గైని మల్లేష్ ఆధ్వర్యంలో ఆదివారం సీనియర్ సిటిజన్ అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించారు. పోటీల్లో 800 మీటర్ల స్పీడ్ వాకింగ్, 100, 200 మీటర్ల పరుగు పందెం, షార్ట్‌పుట్ పోటీలను నిర్వహించారు. పోటీల్లో గెలిచిన ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు బహుమతులు అందించారు. టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, సువర్ణ, గెల్లి జయరాంయాదవ్, పీఈటీలు రవి, రాజ్‌మహ్మద్, బలరాంయాదవ్, నగేష్‌కుమార్, వెంకటరాజం, మల్లేష్, సత్తయ్య, సారయ్య, ఐలయ్య, సత్యనారాయణ, నాగేందర్, రాజన్న, రామన్న, శ్రీనివాస్, కనకయ్యగౌడ్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



మామిడిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు

దండేపల్లి, మార్చి 3: మామిడిపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. 2011-12 లో పదో తరగతి చదివిన వారు ఒకచోట కలిశారు. 12 ఏళ్ల తర్వాత కలిసిన వారు అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఉత్సాహంగా గడిపారు. అప్పటి ఉపాధ్యాయులను సన్మానించారు.

టీయూటీఎఫ్ జిల్లా కార్యవర్గం





పత్తి సత్తయ్య, బన్న రవీందర్

ఏసీసీ, మార్చి 3: తెలంగాణ యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యవర్గం ఎన్ని కను ఆదివారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవే టు పాఠశాలలో నిర్వ హించారు. అధ్యక్షుడి గా పత్తి సత్తయ్య, ప్రధాన కార్యదర్శిగా బన్న రవీందర్, గౌర వాధ్యక్షుడిగా మురళీమోహన్, అసోసియేట్ అధ్యక్షు డిగా చిన్నయ్య, పద్మజ, జాయింట్ సెక్రెటరీలుగా బాన య్య, అరుణ్‌కుమార్, కోశాధికారిగా తిరుపతి, కార్యదర్శు లుగా స్వరూపరాణి, మేరీ గ్రేస్, సంపత్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా రాష్ట్ర గౌరవాధ్యక్షుడు బేర దేవన్న, పరిశీలకునిగా రాష్ట్ర అధ్యక్షు డు తుమ్మ లచ్చిరాం వ్యవహరించారు. రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల బిల్లులను విడుదల చేయాలని, మూడు డీఏలను, నగదు రహిత హెల్త్ స్కీం ప్రవేశ పెట్టాలని, పాత పింఛన్ అమ లు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని మండలాల అధ్య క్ష, ప్రధాన కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని సవాల్ చేసే స్థాయి కేటీఆర్‌కు లేదు



మందమర్రిలో కరాటే పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

మందమర్రి టౌన్, మార్చి 3: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరే స్థాయి ఎమ్మెల్యే కేటీఆర్‌కు లేదని, అసహనానికి గురై ఏదో మాట్లాడుతున్నాడని, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ పని అయిపోతుందని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి విమర్శించారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న ఘనత తమ ప్రజా ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఆదివారం మందమర్రిలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం దివాలా తీసిందని, ప్రజల సంక్షేమం అటకెక్కిందని మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబం ప్రజా ధనాన్ని కొల్లగొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి నిపుణుల కమిటీని వేసిందని ఆయన పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి కేసీఆర్ కుటుంబాన్ని ఎవరు కాపాడలేరని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, కాంగ్రెస్ పార్టీ దాని అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

పాత బస్టాండ్ శాంతినగర్ ఏరియాలో ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి లక్ష్మి నివాసంలో గృహ జ్యోతి పథకం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఈ పథకం నిరుపేదలకు ఎంతో ఊరట అని ఆయన పేర్కొ న్నారు. ఇచ్చిన మాట ప్రకారం పథకం అమలు చేస్తున్న ప్రభు త్వం తమదేనని, మిగతా హామీ లను కూడా అమలు చేస్తామ న్నారు. నోముల ఉపేందర్ గౌడ్, సొత్కు సుదర్శన్, గుడ్ల రమేష్, బండి సదానందం యాదవ్, మం ద తిరుమల్, ఒడ్నాల కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీలు ప్రారంభం

ఆత్మస్థయిర్యం కోసం ప్రతీ ఒక్కరు కరాటే నేర్చుకోవాలని ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. సీఐఎస్ఎఫ్ బ్యారెక్‌లో కాకా వెంకటస్వామి స్మారక సౌత్ ఇండియా లెవల్ కరాటే పోటీలకు ముఖ్య అతిథిగా హాజరై కాకా చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. ఆయన మాట్లాడుతూ ఈ పోటీలకు 400 మంది క్రీడాకారులు హాజరు కావడం గొప్ప విషయమన్నారు. పోటీల నిర్వహణకు సంబంధించి రంగు శ్రీనివాస్, బండి సదానందంలు ఏర్పాట్లు చేశారని అభినందించారు. క్రీడాకారులు గెలుపు ఓటములను ఒకే విధంగా తీసుకోవాలన్నారు. మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, సీఐ శశిధర్‌రెడ్డి, ఎస్సై రాజశేఖర్, నిర్వాహకులు బండి సదానందం హాజరయ్యారు.



గృహజ్యోతి పథకం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

బాధిత కుటుంబానికి రెడ్‌క్రాస్ చేయూత

కోటపల్లి, మార్చి 3: మండలంలోని జనగామలో ఇటీవల అగ్ని ప్రమాదానికి గురై సర్వస్వం కోల్పోయిన చెన్నూరి రవి కుటుంబానికి ఆదివారం రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సామగ్రి అందించారు. బాధిత కుటుంబ పరిస్థితులను మాజీ జెడ్పీటీసీ పోటు చిన్నరాంరెడ్డి రెడ్‌క్రాస్ సొసైటీ దృష్టికి తీసుకువెళ్లగా వారు స్పందించి సామగ్రి మంజూరు చేశారు. మాజీ సర్పంచు గట్టు లక్ష్మణ్‌గౌడ్, కో ఆప్షన్‌సభ్యుడు గరీబ్‌ఖాన్, మాజీ ఎంపీటీసీలు తాళ్ల బాపు, దుర్గం వెంకటస్వామి, నాయకులు ఆరె బాపు, చంద్రయ్య, సందీప్ పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజానికి కృషి చేయాలి



మందమర్రిలో పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే వివేక్







చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న కలెక్టర్, పల్స్‌పోలియోను పరిశీలిస్తున్న రాష్ట్ర ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పృథ్వీరాజ్, చుక్కలు వేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

మంచిర్యాల కలెక్టరేట్, మార్చి 3: పోలియో చుక్కలతో చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని, పోలియో రహిత సమాజం కోసం కృషి చేయాలని కలెక్టర్ బదావత్ సంతోష్ పేర్కొన్నారు. ఆదివారం మాతాశిశు ఆస్పత్రిలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ పోలియో చుక్కలు చిన్నారుల ఆరోగ్యం మెరుగు పడడానికి ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. జిల్లాలో 75,727 మంది 5 సంవత్సరాలలోపు పిల్లలకు పోలి యో చుక్కలు వేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 918 మంది పోలియో టీం సభ్యులను, 459 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. చిన్నారుల తల్లిదండ్రులు పిల్లలకు చుక్కలు వేయించాలన్నారు. 4, 5 తేదీల్లో ఇంటింటికి తిరిగి పిల్లలకు చుక్కలు వేస్తారని తెలిపారు. డీఎంహెచ్‌వో సుబ్బారాయుడు, డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయనిర్మల, ఆర్‌ఎంవో భీష్మ, వైద్యాధికారులు అనిత, నీరజ, ప్రశాంతి, హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్, నాందేవ్, వెంకటేశ్వర్లు, అరుణశ్రీ పాల్గొన్నారు.

మందమర్రి టౌన్: పోలియో రహిత సమాజమే లక్ష్యంగా ప్రతీ ఒక్కరు పని చేయాలని ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తెలిపారు. ఆదివారం పాత బస్టాండ్ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పల్స్ పోలియో కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ గతంతో పోలిస్తే ప్రస్తుతం పల్స్ పోలియోపై అవగాహన పెరిగిందని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు పాల్గొన్నారు.

బెల్లంపల్లి: బెల్లంపల్లి డివిజన్‌లో పల్స్‌పోలియో కార్యక్రమం నిర్వహించారు. 7 మండలాల్లో 5 సంవత్సరాల పిల్లలు 17,765 మంది 147 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేశారు. బస్టాండ్‌లు, రైల్వేస్టేషన్‌లు, ప్రభుత్వ ఆసుపత్రి తదితర ప్రాంతాల్లో చుక్కలు వేశారు. కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పృథ్వీరాజ్, రాష్ట్ర ఇమ్యూనైజేషన్ కన్సల్టెంట్ డేవిడ్ దామెర పరిశీలించారు. డాక్టర్ సుచిత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నెన్నెల: పోలియో రహిత సమాజం కోసం కృషి చేయాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయపూర్ణిమ అన్నారు. పల్స్ పోలియో కేంద్రాలను పరిశీలించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మణ్ ఉన్నారు.

చెన్నూరు: పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని చైర్‌పర్సన్ అర్చనరాంలాల్‌గిల్డా ప్రారంభించారు. 5 సంవత్సరాలలోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు,మెప్మా, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

జైపూర్: పీహెచ్‌సీలో ఎంపీపీ గోదారి రమాదేవి పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. శెట్‌పల్లిలో మెడికల్ ఆఫీసర్ శ్రావ్య చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పోలియో చుక్కలు వేసినట్లు డాక్టర్ అనిల్‌కుమార్ పేర్కొన్నారు.

హాజీపూర్: మండలంలో పల్స్ పోలియో కార్యక్రమం 88 శాతం నమోదైంది. ఎంపీపీ స్వర్ణలత చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. పీహెచ్‌సీలో వైద్యాధికారిణి హరిణి పల్స్ పోలియోను ప్రారంభించారు. వైద్యాధికారిణి మాట్లాడుతూ మండలంలో 1861 మంది పిల్లలకు గాను 1639 మందికి చుక్కలు వేసినట్లు తెలిపారు.

నస్పూర్: నస్పూర్ పీహెచ్‌సీలో పల్స్ పోలియోలో భాగంగా మున్సిపల్ చైర్మన్ సుర్మిళ్ల వేణు, తహసీల్దార్ శ్రీనివాస్, కమిషనర్ సతీష్, మెడికల్ ఆఫీసర్ సమత, కౌన్సిలర్ సుమతిమల్లేష్‌లు పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. పట్టణంలో 25 పల్స్ పోలియో కేంద్రాలతో పాటు ఆరోగ్య కేంద్రం వద్ద, బస్టాండ్ వద్ద అదనపు కేంద్రాలను ఏర్పాటు చేసి చుక్కలు వేశారు.

ఏసీసీ: పాత మంచిర్యాలలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. 5 సంవత్సరాలోపు చిన్నారులకు వైద్య సిబ్బంది పోలియో చుక్కలు వేశారు. మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పెంట రజిత, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

భీమారం: మండలంలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు. బస్టాండ్లు, పాఠశాలలు, ప్రధాన కూడళ్ల వద్ద 5 సంవత్సరాల పిల్లలకు వైద్య సిబ్బంది పోలియో చుక్కలను వేశారు.

భీమిని: భీమిని, కన్నెపల్లి మండలాల్లో పల్స్‌పోలియో విజయవంతమైంది. పిల్లలకు చుక్కల మందు వేసి పోలియో మహమ్మారిని తరిమివేయాలని వైద్యుడు కృష్ణ పేర్కొన్నారు. భీమిని, కన్నెపల్లి మండలాల్లో 2154 మంది పిల్లలకుగానూ 1957 మంది వేసి 91 శాతంతో లక్ష్యానికి చేరువయ్యామని తెలిపారు.

మందమర్రిరూరల్: మండలంలో పల్స్ పోలియో విజయవంతమైంది. పొన్నారం, వెంకటాపూర్ గ్రామాల్లో జెడ్పీటీసీ వేల్పుల రవి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో వైద్యా సిబ్బంది పాల్గొన్నారు.

కాసిపేట: మండలంలో 5 ఏండ్లలోపు 3201 మంది పిల్లలు ఉండగా 3137 మందికి పోలియో చుక్కలు వేసినట్లు మెడికల్ ఆఫీసర్ రవికిరణ్ తెలిపారు. 28 బూత్‌లలో 56 బృందాలను ఏర్పాటు చేసి చుక్కల మందు వేశామన్నారు. వైద్య సిబ్బంది, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

శ్రీరాంపూర్: జాతీయ పోలియో దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్య సిబ్బంది చిన్నారులకు పోలియో చుక్కలు పంపిణీ చేశారు. నస్పూర్ వ్యాప్తంగా 4860 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు వైద్యాధికారి డాక్టర్ సమత పేర్కొన్నారు.

జన్నారం: మండలంలోని ప్రధాన కేంద్రాలు, పాఠశాలలు, బస్టాండ్ వద్ద చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. జెడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్ ప్రభుత్వ పాఠశాలలో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

దండేపల్లి: పోలియో రహిత సమాజం ఏర్పాటుకు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, జడ్పీటీసీ గడ్డం నాగరాణిలు అన్నారు. తాళ్లపేట, దండేపల్లి పీహెచ్‌సీ పరిధిలోని పలు గ్రామాల్లో పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఎంపీటీసీలు ముత్యాల శ్రీనివాస్, బోడు కమలాకర్, కొంగల నవీన్, కంది హేమలత సతీష్, మౌనిక, రాజన్న, మణేమ్మ, వైద్యులు సతీ షకుమార్, క్రాంతికుమార్ పాల్గొన్నారు.

కోటపల్లి: పోలియో రహిత సమాజానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని వైద్యాధికారి సత్యనారాయణ అన్నారు. మండలంలో 3019 మంది పిల్లలుండగా 94 శాతం లక్ష్యం పూర్తయ్యిందని పేర్కొన్నారు. హెల్త్ సూపర్ వైజర్ జ్యోతి, హెల్త్ అసిస్టెంట్ సుధాకర్‌గౌడ్ పాల్గొన్నారు.



శెట్‌పల్లిలో పోలియో చుక్కలు వేస్తున్న వైద్యురాలు